# సరస్వతి రహస్య ఉపనిషత్తు

– డా. కరి పురుషోత్తమాచార్యులు

**ఉపోద్ఘాతము :**

సరస్వతి రహస్యోపనిషత్తు ఋగ్వేదానికి చెందినది. దీనిని ఆశ్వలాయనుడనే ఋగ్వేద ప్రచారకుడైన మహర్షి దర్శించాడు. ఈ ఉపనిషత్తులలో ప్రధానంగా పది మంత్రాలు ఉన్నాయి. ఆ పై వాటికి అంగంగా వాగ్దేవత అయిన సరస్వతీదేవిని ప్రార్థిస్తూ ఒక 33 అద్భుతమైన శ్లోకాలు ఉన్నాయి. ఈ ఉపనిషత్తు అధ్యాయాలుగా కానీ ఖండాలుగా కానీ విభజింపబడలేదు. ''**ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా**'' అనే శాంతి మంత్రంతో మొదలై అదే శాంతి మంత్రంతో పరిసమాప్తం అవుతుంది. విద్యాబుద్ధులు వృద్ధి చెందుట, మేధాశక్తి కలుగుట ఈ ఉపనిషత్తు యొక్క ఫలితంగా తెలుస్తూ ఉన్నది.

అడిగినవారు ఉపదేశించిన వారు సరస్వతీ రహస్యోపనిషత్తును మొట్టమొదటగా ప్రచారంలోనికి తెచ్చినవారు ఋషులు. ఋషులంతా ఋగ్వేద ప్రవర్తకుడైన ఆశ్వలాయన మహర్షి చెంతకు చేరి ఆయనను భక్తిగా పూజించి, ఆ సరస్వతీ దేవి యొక్క పరమానుగ్రహం కొరకై, సారస్వత ప్రాప్తికై ఏమి చేయాలో సరస్వతీ రహస్య ఉపనిషత్తు యొక్క రహస్యాన్ని తెలుపవలసినదిగా కోరిన మీదట ఆశ్వలాయనమహర్షి సరస్వతీ దేవి యొక్క ఉపాసన విధానాన్ని ఉపదేశిస్తాడు. ఉపదేశంలో భాగంగా తాను సరస్వతీదేవిని స్తుతించినదీ, జపించినదీ, తదుపరి ఆమె కృపకి పాత్రుడైనదీ ఋషులకు వివరించడం మొదలు పెడతాడు.

**సరస్వతి రహస్యోపనిషత్తు విషయము**

ఆశ్వలాయన మహర్షి పురుషులకు ఉపదేశించడం వలన ప్రచారంలోనికి వచ్చిన ఈ సరస్వతి రహస్య ఉపనిషత్తు ఎంతో రహస్యమైనది. లోకములో ఎంతో

విలువైన వస్తువులుగా చెప్పబడే వెండి బంగారము వజ్రము మొదలైనవన్నీ అవసరమైనప్పుడు అవసరమైన వ్యక్తులకు చూపించడం, విలువ తెలిసి పొందవలసిన యోగ్యత కలగవారికి యోగ్యత గలవారికి వారు తగిన మూల్యాన్ని చెల్లించగా అటు పిమ్మట మాత్రమే ఆయా విలువైన వస్తువులను అందించడం జరుగుతుంది తప్ప అంతవరకు అది అతి రహస్యంగానే ఉంచబడుతుంది. అంత సామాన్యంగా చూడడానికి కూడా వీలు లేనంత విలువైనంత రహస్యంగా రచింపబడుతుంది. ఇది తాత్కాలికమైన విలువనూ, శరీరం మీద ధరించి నంతసేపు మాత్రమే విలువను గొప్పతనమును కొన్ని సందర్భాలలో అదే ధరించిన వారికి ఉపద్రవాన్ని కలిగిస్తుంది, కానీ ''**విద్యానామ నరస్య రూపమధికం**'' అని అన్నట్లు మనిషి ధరించే ఆభరణాల కంటే ఇంకా చెప్పాలంటే మనిషి కంటే కూడా అధిక విలువను కలిగినది, విద్యా జ్ఞానము. అటువంటి సారస్వత సంపద అందడం సులభం ఎంత మాత్రమూ కాదు. పైగా దుర్లభం కూడా. అది ఎక్కడో ఒకచోట రహస్యంగా దాగి ఉంటుంది. అదిగో అటువంటి విజ్ఞాన ఖనిని కలిగి ఉంది కనుక ఈ సారస్వతి ఉపనిషత్తు రహస్యమైనది. సారస్వత సంపదను కోరుకునే సాధకుడు ప్రయత్నం మీదట దీనిని పొందగలడు.

## సరస్వతీ రహస్యోపనిషత్తు దశశ్లోకీ

అశ్వలాయనుడు ఈ ఉపనిషత్తును ఋషులకు ఉపదేశిస్తూ సరస్వతి దశశ్లోకీ అంటూ తాను ఈ ఉపనిషత్తులలో ఉన్న దశశ్లోకిని జపించి సరస్వతి దేవిని తృప్తి పరచడం ద్వారా అమూల్యమైన జ్ఞానమును పొందినట్లు చెబుతాడు. 10 శ్లోకాలను కలిగి ఉన్న ఉపనిషత్తు కనుక దీనికి ఆయన దశశ్లోకీ అని వ్యవహరించినట్లు భావించవచ్చు. వాస్తవానికి ఈ ఉపనిషత్తులు శ్లోకాలు ప్రధానంగా 33 ఉపోద్ఘాత ధ్యాన శ్లోకాలు 11 మొత్తము కలిపి 44 శ్లోకాలు మరి ఉపనిషత్తును దశశ్లోకి అని ఋషి ఎలా చెప్పాడు అన్న ప్రశ్న మనకి కలుగుతుంది. ఈ విధంగా సమాధానాన్ని ఊహించవచ్చు.

ఉపనిషత్తులో ఉన్న పదే శ్లోకాలు కాదు. మంత్రములు కనుక మంత్ర సంఖ్యనే దృష్టిలో ఉంచుకొని దీనికి దశశ్లోకి అనేటువంటి సంజ్ఞను చేసి ఉండవచ్చు. లేదా పది మంత్రాలతో పాటు 10 మంత్రరూపములైన 10 శ్లోకాలనే దృష్టిలో పెట్టుకోనైన దశశ్లోకి అని ఋషి చెప్పి ఉండవచ్చని మనకి తెలుస్తూ ఉన్నది.

## సరస్వతి రహస్యోపనిషత్తు ఋషి ఛందో దైవతములు

ఈ ఉపనిషత్తులలోని 10 మంత్రములకు పదిమంది ఋషులు 10 మంది దేవతలు 10 ఛందస్సులు మంత్రాలు వేరైనా ఆ మంత్రపు స్వభావాన్ని బట్టి వచ్చిన ఛందస్సులు ఋషులు మరలా వస్తూ ఉంటారు. 10 మంత్రాలకు దేవతలు మాత్రం సరస్వతీ దేవియే పర్యాయ నామాలతో చెప్పబడుతుంది. పదింటిలో మూడు మంత్రాలకు మధుచంద్రుడు ఋషిగాను రెండు మంత్రాలకి భార్గవుడు ఋషులుగా చెప్పబడినారు. అశ్వలాయనుడు, భరద్వాజుడు, అత్రి, ఉదదియపుత్రుడు, బృహస్పతి, గృప్స్యమధుడు, ఒక్కో మంత్రానికి ఋషులు.

## ఈ ఉపనిషత్తులోని ఛందస్సులు

సామాన్యంగా ఋగ్వేదంలోని మంత్రాలు అన్నీ ఋక్కులుగా వ్యవహరింపబడుతాయి. పాదబద్ధంగాను ఛందోబద్ధంగాను, ఉండటమే ఋక్కుల ప్రధాన లక్షణము. అట్లే ఛందస్సు ప్రతీ ఋక్కుతో ఉంటుంది. ఈ ఉపనిషత్తు కూడా వాఙ్మయంగా ఉండటం చేత ఇందులోని పదింటికి గాను 5 మంత్రాలకు త్రిష్టుప్ ఛందస్సు, నాలుగింటికి గాయత్రీ ఛందస్సు, మిగిలిన రెండిటికీ అనుష్టుప్ చెప్పబడినాయి.

ఈ ఉపనిషత్తులోని శ్లోకాల తీరు మేధాశక్తిని లక్ష్యముగా శబ్దాలవులచే సాధన చేయబడు ఉపాయములను తెలిపే ఈ ఉపనిషత్తులో ఉన్న శ్లోకాలలో ధ్యాన శ్లోకాలు

మొదటి పదకొండు ఇవి ఆయా మంత్రాలకు సంబంధించిన న్యాసాల తరువాత కనిపిస్తాయి. ఇవి అధిదేవత అయిన సరస్వతీదేవిని పలు విశేషణములతో ఉపమానములతో ప్రార్థన పూర్వకాలుగా ఉంటాయి. ఇక మిగిలిన 33 శ్లోకాలు ప్రధాన మంత్రాలు ధ్యానశ్లోకాల తరువాత ఉంటాయి. ఇవి సాధారణంగా మనం అష్టోత్తరాలు సహస్రనామాలలోనూ విన్నట్టుగా నామావళితో మొదలవుతాయి. కొన్ని శ్లోకాలు అలా గడిచిన తర్వాత మిగిలినవన్నీ ముందు చెప్పిన విధంగా స్తోత్ర జపాదులు చేసిన వారికి లభించు ఫలశ్రుతిని తెలియజేస్తాయి. అట్లే సరస్వతీదేవి యొక్క వివిధ రూపాలు వాటితో వర్ణింపబడినాయి. సరస్వతి దేవి యొక్క అనుగ్రహం చేత సాధకుడు పొందే ఆత్మ విద్యకు చెందిన శుద్ధ సత్వాది గుణాలు ఆత్మవిద్య వలన తెలియపడే చిదాచిత్ పురుషతత్త్వాలు మాయా లక్షణము ఆ మాయా రూపంలో ఉన్న ప్రకృతిని వశం చేసుకోవడం వలన కలిగే సర్వజ్ఞత్వము వర్ణించబడ్డాయి. ఉపసంహారము సాధారణంగా నాలుగు వేదాలలోనూ ఉపనిషత్తులు చివరి భాగాలుగా ఉంటాయి. వేదాలలో ఉపనిషత్తుల కంటే ముందుండే భాగాలు కర్మకాండగా గాను వాటి తర్వాత ఉండే ఈ ఉపనిషత్తులు బ్రహ్మకాండం గాను చెప్పబడినాయి. కర్మకాండలో కామ్యములు అయిన యజ్ఞ యాగాదులు అనగా ఏ కోరిక తీరాలంటే ఏ యజ్ఞం చేయాలి. ఏ దేవతకు హవిర్భాగాలను హోమం చేయాలి. అని విషయాలు తెలిపే విభాగం కర్మకాండ బ్రహ్మ కాండంలో ఆత్మ పరమాత్మ తత్వములు గురించిన విచారం చేయబడుతుంది. మరి ప్రకృత ఉపనిషత్తులు ఇది బ్రహ్మకాండముగా పిలువబడేదైన ఇక్కడ కూడా కామ్యానికి సంబంధించిన విచారమే కదా చేయబడుతున్నది. విద్య కోసం మేధస్సు కొరకై ధారణ సామర్థ్యం కోసం ఈ ఉపనిషత్తు ఉపాయాలను చెబుతుందని కదా చెప్పారు. అని ప్రశ్న అయితే సమాధానం ఏమిటి అంటే ఈ ఉపనిషత్తులో కూడా ఆత్మవిద్యయే ప్రధానంగా చెప్పబడుతుంది. ప్రకృతి మాయ జీవుడు ఈశ్వరుడు మొదలైనటువంటి వేదాంత విచారణలే ఇక్కడ కూడా చేయబడ్డాయి. అయితే ఇంతటి గహనమైన విషయం

బోధపడేది. ఉపాసన వల్లనే కనుక ఇందులో మొదట సరస్వతి ఉపాసన ఉపదేశింపబడి తప్పలంగా లభించే బ్రహ్మ జ్ఞానము తర్వాత ఉపదేశింపబడినది. కాబట్టి ఈ ఉపనిషత్తు బ్రహ్మ విద్యాపరమైనది అనటంలో ఎటువంటి సందేహము లేదు. ఇది సరస్వతి రహస్య ఉపనిషత్తు సారము.

స్వస్తి

# సరస్వతీరహస్యోపనిషత్

శ్లో. ప్రతియోగివినిర్ముక్తబ్రహ్మవిద్యైకగోచరం ।
అఖండనిర్వికల్పం తద్రామచంద్రపదం భజే ॥

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనోమే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి
వేదస్యమ ఆణీస్థః శ్రుతం మేమా ప్రహాసీరనేనాధీతేనా హోరాత్రాన్
సందధామమ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి । తన్మామవతు
తద్వక్తారమవత్వవతు మామవతు వక్తారమవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**అథ సరస్వతీరహస్యోపనిషత్ ప్రారంభః**

**హరిః ఓం**

ఋషయో హ వై భగవంతమాశ్వలాయనం సంపూజ్య
పప్రచ్ఛుః కేనోపాయేన తజ్జ్ఞానం తత్పదార్థావభాసకమ్ ।
యదుపాసనయా తత్త్వం జానాసి భగవన్వద ॥ ॥ 1 ॥

సరస్వతీ దశశ్లోక్యా స ఋచా బీజమిశ్రయా ।
స్తుత్వా జప్త్వా పరాం సిద్ధిమలభం మునిపుంగవాః ॥ ॥ 2 ॥

**ఋషయ ఊచుః**

కథం సారస్వతప్రాప్తిః కేన ధ్యానేన సువ్రత ।
మహాసరస్వతీ యేన తుష్టా భగవతీ వద ॥ ॥ 3 ॥

స హోవాచాశ్వలాయనః. అస్య శ్రీసరస్వతీదశశ్లోకీమహామంత్రస్య ।
అహమాశ్వలాయన ఋషిః । అనుష్టుప్ ఛందః । శ్రీ వాగీశ్వరీ దేవతా ।

యద్వాగితి బీజమ్ । దేవీం వాచమితి శక్తిః । ప్రణో దేవీతి కీలకమ్ ।
వినియోగస్త్రీత్యర్థే । శ్రద్ధా మేధా ప్రజ్ఞా ధారణా వాగ్దేవతా
మహాసరస్వతీత్యేతైరంగన్యాసః ॥

నీహారహారఘనసారసుధాకరాభాం
కల్యాణదాం కనకచంపకదామభూషాం ।
ఉత్తుంగపీనకుచకుంభమనోహరాంగీం
వాణీం నమామి మనసా వచసా విభూత్యై ॥ ॥ 1 ॥

ఓం ప్రణోదేవీత్యస్య మంత్రస్య భరద్వాజ ఋషిః । గాయత్రీ ఛందః ।
శ్రీసరస్వతీ దేవతా । ప్రణవేన బీజశక్తిః కీలకం । ఇష్టార్థే వినియోగః ।
మంత్రేణ న్యాసః ॥ యా వేదాంతార్థతత్త్వైకస్వరూపా పరమార్థతః ।
నామరూపాత్మనా వ్యక్తా సా మాం పాతు సరస్వతీ ॥ ఓం ప్రణో దేవీ సరస్వతీ
వాజేభిర్వాజినీవతీ ॥ ధీనామవిత్ర్యవతు ॥ ॥ 1 ॥

ఆ నో దివ ఇతి మంత్రస్య అత్రిర్ ఋషిః । త్రిష్టుప్ ఛందః ।
సరస్వతీ దేవతా । హ్రీమితి బీజశక్తిః కీలకమ్ । ఇష్టార్థే
వినియోగః । మంత్రేణ న్యాసః ॥ యా సాంగోపాంగవేదేషు
చతుర్ష్వేకైవ గీయతే । అద్వైతా బ్రహ్మణః శక్తిః సా మాం
పాతు సరస్వతీ ॥ హ్రీమ్ ఆ నో దివో బృహతః పర్వతాదా సరస్వతీ
యజతా గంతు యజ్ఞం । హవం దేవీ జుజుషాణా ఘృతాచీ
శగ్మాం నో వాచముశతీ శ్రుణోతు ॥ ॥ 2 ॥

పావకా న ఇతి మంత్రస్య । మధుచ్ఛంద ఋషిః । గాయత్రీ
ఛందః । సరస్వతీ దేవతా । శ్రీమితి బీజశక్తిః కీలకమ్ ।
ఇష్టార్థే వినియోగః । మంత్రేణ న్యాసః । యా వర్ణపదవాక్యార్థ

స్వరూపేణైవ వర్తతే అనాదినిధనానంతా సా మాం పాతు సరస్వతీ ॥ శ్రీం పావకా నః సరస్వతీ వాజేభిర్వాజినీవతీ । యజ్ఞం వష్టు ధియా వసుః ॥ ॥ 3 ॥

చోదయిత్రీతి మంత్రస్య మధుచ్ఛంద ఋషిః । గాయత్రీ ఛందః । సరస్వతీ దేవతా । బ్లూమితి బీజశక్తిః కీలకం । మంత్రేణ న్యాసః ॥

అధ్యాత్మమధిదైవం చ దేవానాం సమ్యగీశ్వరీ । ప్రత్యగాస్తే వదంతీ యా సా మాం పాతు సరస్వతీ ॥ బ్లూం చోదయిత్రీ సూనృతానాం చేతంతీ సుమతీనామ్ ॥ యజ్ఞం దధే సరస్వతీ ॥ ॥ 4 ॥

మహో అర్ణ ఇతి మంత్రస్య । మధుచ్ఛంద ఋషిః । గాయత్రీ ఛందః । సరస్వతీ దేవతా । సౌరితి బీజశక్తిః కీలకమ్ । మంత్రేణ న్యాసః । అంతర్యామ్యాత్మనా విశ్వం త్రైలోక్యం యా నియచ్ఛతి ॥ రుద్రాదిత్యాదిరూపస్థా యస్యామావేశ్య తాం పునః ॥ ధ్యాయంతి సర్వరూపైకా సా మాం పాతు సరస్వతీ । సౌః మహో అర్ణః సరస్వతీ ప్రచేతయతి కేతునా । ధియో విశ్వా విరాజతి ॥ ॥ 5 ॥

చత్వారి వాగితి మంత్రస్య ఉచథ్యపుత్ర ఋషిః । త్రిష్టుప్ ఛందః । సరస్వతీ దేవతా । ఐమితి బీజశక్తిః కీలకమ్ । మంత్రేణ న్యాసః । యా ప్రత్యగ్దృష్టిభిర్జీవైర్వ్యజ్యమానానుభూయతే । వ్యాపినీ జ్ఞప్తిరూపైకా సా మాం పాతు సరస్వతీ ॥ ఐం చత్వారి వాక్ప రిమితా పదాని తాని విదుర్బ్రాహ్మణా యే మనీషిణః ॥ గుహా త్రీణి నిహితా నేంగయంతి తురీయం వాచో మనుష్యా వదంతి ॥ ॥ 6 ॥

యద్వాగ్వదంతీతి మంత్రస్య భార్గవ ఋషిః । త్రిష్టుప్ ఛందః । సరస్వతీ దేవతా । క్లీమితి బీజశక్తిః కీలకమ్ । మంత్రేణ న్యాసః ।

నామజాత్యాదిభిర్భేదైరష్టధా యా వికల్పితా ॥ నిర్వికల్పాత్మనా
వ్యక్తా సా మాం పాతు సరస్వతీ ॥ క్లీం యద్వాగ్వదంత్యవిచేతనాని
రాష్ట్రీ దేవానాం నిషసాద మంద్రా ॥ చతస్ర ఊర్జం దుదుహే
పయాంసి క్వ స్విదస్యాః పరమం జగామ ॥ ॥ 7 ॥

దేవీం వాచమితి మంత్రస్య భార్గవ ఋషిః । త్రిష్టుప్ ఛందః ।
సరస్వతీ దేవతా । సౌరితి బీజశక్తిః కీలకమ్ । మంత్రేణ న్యాసః ।
వ్యక్తావ్యక్తగిరః సర్వే వేదాద్యా వ్యాహరంతి యామ్ ॥ సర్వకామదుఘా
ధేనుః సా మాం పాతు సరస్వతీ ॥ సౌః దేవీం వాచమజనయంత
దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి ॥ సా నో మంద్రేషమూర్జం
దుహానా ధేనుర్వాగస్మానుపసుష్టుతైతు ॥ ॥ 8 ॥

ఉత త్వ ఇతి మంత్రస్య బృహస్పతిరృషిః । త్రిష్టుప్ ఛందః ।
సరస్వతీ దేవతా । సమితి బీజశక్తిః కీలకమ్ । మంత్రేణ న్యాసః ।
యాం విదిత్వాఖిలం బంధం నిర్మథ్యాఖిలవర్త్మనా। యోగీ యాతి
పరం స్థానం సా మాం పాతు సరస్వతీ ॥ సం ఉత త్వః పశ్యన్న
దదర్శ వాచముత త్వః శృణ్వన్న శృణోత్యేనామ్ ॥ ఉతో త్వస్మై
తన్వం 1 విసస్రే జాయేవ పత్య ఉశతీ సువాసాః ॥ ॥ 9 ॥

అంబితమ ఇతి మంత్రస్య గృత్సమద ఋషిః । అనుష్టుప్ ఛందః ।
సరస్వతీ దేవతా । ఐమితి బీజశక్తిః కీలకమ్ । మంత్రేణ న్యాసః ।
నామరూపాత్మకం సర్వం యస్యామావేశ్య తాం పునః ॥
ధ్యాయంతి బ్రహ్మరూపైకా సా మాం పాతు సరస్వతీ ॥ ఐమ్ అంబితమే
నదీతమే దేవితమే సరస్వతి ॥ అప్రశస్తా ఇవ స్మసి ప్రశస్తిమంబ నస్కృధి ॥ ॥ 10 ॥

చతుర్ముఖముఖాంభోజవనహంసవధూర్మమ ।
మానసే రమతాం నిత్యం సర్వశుక్లా సరస్వతీ ॥ ॥ 1 ॥

నమస్తే శారదే దేవి కాశ్మీరపురవాసిని ।
త్వామహం ప్రార్థయే నిత్యం విద్యాదానం చ దేహి మే ॥ ॥ 2 ॥

అక్షసూత్రాంకుశధరా పాశపుస్తకధారిణీ ।
ముక్తాహారసమాయుక్తా వాచి తిష్ఠతు మే సదా ॥ ॥ 3 ॥

కంబుకంఠీ సుతామ్రోష్ఠీ సర్వాభరణభూషితా ।
మహాసరస్వతీ దేవీ జిహ్వాగ్రే సంనివిశ్యతామ్ ॥ ॥ 4 ॥

యా శ్రద్ధా ధారణా మేధా వాగ్దేవీ విధివల్లభా ।
భక్తజిహ్వాగ్రసదనా శమాదిగుణదాయినీ ॥ ॥ 5 ॥

నమామి యామినీనాథలేఖాలంకృతకుంతలాం ।
భవానీం భవసంతాపనిర్వాపణసుధానదీమ్ ॥ ॥ 6 ॥

యః కవిత్వం నిరాతంకం భుక్తిముక్తీ చ వాంఛతి ।
సోఽభ్యర్చ్యైనాం దశశ్లోక్యా నిత్యం స్తౌతి సరస్వతీం ॥ ॥ 7 ॥

తస్యైవం స్తువతో నిత్యం సమభ్యర్చ్య సరస్వతీం ।
భక్తిశ్రద్ధాభియుక్తస్య షణ్మాసాత్ప్రత్యయో భవేత్ ॥ ॥ 8 ॥

తతః ప్రవర్తతే వాణీ స్వేచ్ఛయా లలితాక్షరా ।
గద్యపద్యాత్మకైః శబ్దైరప్రమేయైర్వివక్షితైః ॥ ॥ 9 ॥

అశ్రుతో బుధ్యతే గ్రంథః ప్రాయః సారస్వతః కవిః ।
ఇత్యేవం నిశ్చయం విప్రాః సా హోవాచ సరస్వతీ ॥ ॥ 10 ॥

ఆత్మవిద్యా మయా లబ్ధా బ్రహ్మణైవ సనాతనీ ।
బ్రహ్మత్వం మే సదా నిత్యం సచ్చిదానందరూపతః ॥ ॥ 11 ॥

ప్రకృతిత్వం తతః సృష్టం సత్త్వాదిగుణసామ్యతః ।
సత్యమాభాతి చిచ్ఛాయా దర్పణే ప్రతిబింబవత్ ॥ ॥ 12 ॥

తేన చిత్ప్రతిబింబేన త్రివిధా భాతి సా పునః ।
ప్రకృత్యవచ్ఛిన్నతయా పురుషత్వం పునశ్చ తే ॥ ॥ 13 ॥

శుద్ధసత్త్వప్రధానాయాం మాయాయాం బింబితో హ్యజః ।
సత్త్వప్రధానా ప్రకృతిర్మాయేతి ప్రతిపాద్యతే ॥ ॥ 14 ॥

సా మాయా స్వవశోపాధిః సర్వజ్ఞస్యేశ్వరస్య హి ।
వశ్యమాయత్వమేకత్వం సర్వజ్ఞత్వం చ తస్య తు ॥ ॥ 15 ॥

సాత్వికత్వాత్సమష్టిత్వాత్సాక్షిత్వాజ్జగతామపి ।
జగత్కర్తుమకర్తుం వా చాన్యథా కర్తుమీశతే ॥ ॥ 16 ॥

యః స ఈశ్వర ఇత్యుక్తః సర్వజ్ఞత్వాదిభిర్గుణైః ।
శక్తిద్వయం హి మాయాయా విక్షేపావృతిరూపకమ్ ॥ ॥ 17 ॥

విక్షేపశక్తిర్లింగాదిబ్రహ్మాండాంతం జగత్సృజేత్ ।
అంతర్దృగ్దృశ్యయోర్భేదం బహిశ్చ బ్రహ్మసర్గయోః ॥ ॥ 18 ॥

ఆవృణోత్యపరా శక్తిః సా సంసారస్య కారణం ।
సాక్షిణః పురతో భాతం లింగదేహేన సంయుతమ్ ॥ ॥ 19 ॥

చితిచ్ఛాయాసమావేశాజ్జీవః స్యాద్వ్యావహారికః ।
అస్య జీవత్వమారోపాత్సాక్షిణ్యప్యవభాసతే ॥ ॥ 20 ॥

ఆవృతౌ తు వినష్టాయాం భేదే భాతేఽపయాతి తత్ ।
తథా సర్గబ్రహ్మణోశ్చ భేదమావృత్య తిష్ఠతి ॥ ॥ 21 ॥

యా శక్తిస్త్వద్వశాద్బ్రహ్మ వికృతత్వేన భాసతే ।
అత్రాప్యావృతినాశేన విభాతి బ్రహ్మసర్గయోః ॥ ॥ 22 ॥

భేదస్తయోర్వికారః స్యాత్సర్గే న బ్రహ్మణి క్వచిత్ ।
అస్తి భాతి ప్రియం రూపం నామ చేత్యంశపంచకమ్ ॥ ॥ 23 ॥

ఆద్యత్రయం బ్రహ్మరూపం జగద్రూపం తతో ద్వయం ।
అపేక్ష్య నామరూపేద్వే సచ్చిదానందతత్పరః ॥ ॥ 24 ॥

సమాధిం సర్వదా కుర్యాద్ధృదయే వాథ వా బహిః ।
సవికల్పో నిర్వికల్పః సమాధిర్ద్వివిధో హృది ॥ ॥ 25 ॥

దృశ్యశబ్దానుభేదేన స వికల్పః పునర్ద్విధా ।
కామాద్యాశ్చిత్తగా దృశ్యాస్తత్సాక్షిత్వేన చేతనమ్ ॥ ॥ 26 ॥

ధ్యాయద్దృశ్యానువిద్ధోఽయం సమాధిః సవికల్పకః ।
అంసగస్సచ్చిదానందం స్వప్రభో ద్వైతవర్జితః ॥ ॥ 27 ॥

అస్మీతి శబ్దవిద్ధోఽయం సమాధిః సవికల్పకః ॥
స్వానుభూతిరసావేశాద్దృశ్యశబ్దాద్యపేక్షితుః ॥ ॥ 28 ॥

నిర్వికల్పః సమాధిః స్యాన్నివాంతస్థితదీపవత్ ।
హృదీవ బాహ్యదేశేఽపి యస్మిన్కస్మింశ్చ వస్తుని ॥ ॥ 29 ॥

సమాధిరాద్యసన్మాత్రాన్నామరూపపృథక్కృతిః ।
స్తబ్ధీభావో రసాస్వాదాత్తృతీయః పూర్వవన్మతః ॥ ॥ 30 ॥

ఏతైః సమాధిభిః షడ్భిర్నయేత్కాలం నిరంతరం ।
దేహాభిమానే గలితే విజ్ఞాతే పరమాత్మని ।
యత్ర యత్ర మనో యాతి తత్ర తత్ర పరామృతమ్ ॥ ॥ 31 ॥

భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః ।
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిందృష్టే పరావరే ॥ ॥ 32 ॥

మయి జీవత్వమీశత్వం కల్పితం వస్తుతో నహి ।
ఇతి యస్తు విజానాతి స ముక్తో నాత్ర సంశయః ॥ ॥ 33 ॥

**ఇత్యుపనిషత్తు**

ఓం వాఙ్మే మనసి ప్రతిష్ఠితా మనోమే వాచి ప్రతిష్ఠితమావిరావీర్మ ఏధి వేదస్యమ ఆణీస్థః శ్రుతం మేమా ప్రహాసీరనేనాధీతేనా హోరాత్రాన్ సందధామమ్యృతం వదిష్యామి సత్యం వదిష్యామి । తన్మామవతు తద్వక్తారమవత్వవతు మామవతు వక్తారమవతు వక్తారమ్ ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇతి సరస్వతీరహస్యోపనిషత్సమాప్తః**